بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 21.02.2025 (Telugu)**

# ముస్లిహ్ మౌఊద్ భవిష్యవాణి ఆధారంగా విభిన్న ప్రాపంచిక అంశాలపై హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) గారి విజ్ఞానపూర్వ లెక్చర్లు, ప్రసంగాల పరిచయం

**హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 21.02.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ.
بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ. اَلۡحَمۡدُ لِلّٰہِ رَبِّ الۡعٰلَمِیۡنَ. الرَّحۡمٰنِ الرَّحِیۡمِ. مٰلِکِ یَوۡمِ الدِّیۡنِ. اِیَّاکَ نَعۡبُدُ وَاِیَّاکَ نَسۡتَعِیۡنُ. اِہۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِیۡمَ. صِرَاطَ الَّذِیۡنَ اَنۡعَمۡتَ عَلَیۡہِمۡ ۬ۙ غَیۡرِ الۡمَغۡضُوۡبِ عَلَیۡہِمۡ وَلَا الضَّآلِّیۡنَ.

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. నిన్న ఫిబ్రవరి 20వ తేదీ ఉండెను. జమాఅత్‌లో ముస్లిహ్ మౌఊద్ భవిష్యవాణి ఆధారంగా ఈ రోజును జరుపుకుంటారు. ఈ రోజున లేదా దీని ఆధారంగా ఈ రోజులలో వెనుకా ముందు జమాఅత్‌లలో ముస్లిహ్ మౌఊద్ భవిష్యవాణి సభలు జరుగుతుంటాయి. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి ఒక సుదీర్ఘ భవిష్యవాణి ఇది. ఇందులో ఒక సుపుత్రుని జననం మరియు అతని విశిష్టతల ప్రస్తావన గలదు. ఇది 1886 సం॥ ఫిబ్రవరి 20వ తేదీన ఒక రకపత్ర రూపంలో ముద్రించబడెను. ఈ భవిష్యవాణిలో సుపుత్రుని విశిష్టతల గురించి దైవవాణి పదాల ఒక భాగమిట్లు గలదు. అతడు గొప్ప మేధావుడు, వివేకవంతుడై ఉండును. ఇంకా బాహ్యాంతర విద్యలతో పూరించబడును. దీని ప్రకారం అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాంనకు ఒక కుమారుణ్ణి ప్రసాదించెను. అతడీ విశిష్టతలు కలిగి ఉండెను. వారి పేరే బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్. వారిని ముస్లిహ్ మౌఊద్ (వాగ్దత్త సంస్కర్త) అని కూడ అంటారు.

భవిష్యవాణి పదాలు అతడు బాహ్యాంతర విద్యలతో పూరించబడునని ఉన్నట్లు స్వయంగా అల్లాహ్ తఆలా వారికి తెలివి తేటలు ప్రసాదించి, విద్యలతో పూరించెను. ప్రాపంచిక విషయాలలో వారు (రజి) చాలా బలహీనంగా ఉండిరి. కాని అల్లాహ్ తఆలా వారి (రజి) తో ఎంతటి జ్ఞాన, ధార్మిక, నర్వహక పనులు చేయించెననగా గొప్ప గొప్ప విద్యావంతులు కూడ వారితో పోల్చినచో చిన్న పిల్లలుగా కనిపిస్తారు. వారి (రజి) 52 సంవత్సరాల ఖిలాఫత్ కాలము దీనికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తుంది. ప్రాపంచిక విభిన్న అంశాలపై వారు (రజి) అనేక ప్రసంగాలు చేశారు, వ్యాసాలు వ్రాశారు, ధార్మిక, పవిత్ర ఖుర్‌ఆన్ విద్యలకు అంతు లేదు. వారు (రజి) ప్రాపంచిక అంశాలు, జాతీయ, అంతర్జాతీయ రాజకీయం మీద కూడ ఉపన్యాసాలు చేశారు, వ్యాసాలు వ్రాశారు. చరిత్ర గురించి కూడ అసాధారణ ప్రామాణికంతో కూడిన వ్యాసాలు వ్రాశారు, ప్రసంగాలు చేశారు. ఆర్థిక విషయాలు, ప్రాపంచిక విభిన్న వ్యవస్థలు, సోషలిజమ్, కమ్యూనిజమ్, కేపటలిజమ్‌ను కూడ వారు (రజి) విశ్లేషించారు, ఉపన్యసించారు. అనంతరం పుస్తక రూపంలో కూడ ముద్రించబడెను. ఇది జమాఅత్ లిటరేచర్‌లో ఉన్నది. చివరికి మానవ తెలివి తేటలు ఆశ్చర్య పడే విధంగా సైనిక విషయాలు, సైన్స్, విద్యా అంశాల మీద కూడ ప్రసంగించారు.

నేనిప్పుడు కొన్ని ఉదాహరణలను ప్రవేశపెట్టుతాను. అవి కేవలం పరిచయం వరకు మాత్రమే పరిమితమైనవి. వారు (రజి) **"టర్కీ భవిష్యత్తు మరియు ముస్లింల కర్తవ్యం"** పేరున ఒక సలహా ఇచ్చారు మరియు విశ్లేషించారు. ఇది 1919 సం॥ అనగా వారి (రజి) ఖిలాఫత్ ఆరంభ కాలపు విషయం. దీని పరిచయం ఇట్లు గలదు. సమాజ ఐక్యత కొరకు ప్రతి సందర్భాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవలెను. అప్పుడా సమయంలో అనగా టర్కీ ప్రభుత్వం ప్రమాదంలో ఉండెను. హుజూర్ (రజి) అటువంటి సమయంలో ఎంతో వివేకంతో మార్గదర్శనం చేస్తూ 1919 సెప్టెంబర్ 18వ తేదీన ఈ పుస్తకాన్ని రచించారు. విభిన్న అభిప్రాయాలు గల ముస్లింల ఐక్యత కొరకు వారు (రజి) ఒక మార్గదర్శక సూత్రంను ప్రస్తావించారు. (టర్కీ హితం కొరకు అక్కడ ఒక సమావేశం నిర్వహించబడుతుండెను) ఈ సమావేశ పునాది ఒక ముస్లిం ప్రభుత్వంను తొలగించి రాష్ట్రాలుగా విభజించు అంశంను ముస్లిం అనబడు ప్రతి వర్గం అయిష్టపడుతుంది. ఇలాంటి ఆలోచన కలుగుట కూడ కష్టతరమనిపిస్తుంది. టర్కీ హితం కొరకు వారొక సలహా కూడ ఇట్లు ఇచ్చారు. కేవలం సభలు, ప్రసంగాలతో లేదా డబ్బులను సమకూర్చుకొని కరపత్రాలు, ట్రాక్టులను ముద్రించడంతో మాత్రమే పని పూర్తి కాదు. క్రమం తప్పకుండా ప్రపంచంలోని దేశాలన్నిటిలో ఈ పనిని పూర్తి చేయుటకు కార్యక్రమాలు నిర్వహించవలెను.

దీనిని విశ్లేషిస్తు హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇదే విషయంను ముస్లింలు నేడు కూడ గ్రహించవలెను, ఆ కాలములో టర్కీ ప్రభుత్వం మాత్రమే ఈ విషయంను ఎదుర్కొంటుండెను. గతం కంటే ఎక్కువ ఇప్పుడు ముస్లిం ప్రపంచం, అరబ్ ప్రపంచం ఇటు వైపు దృష్టి సారించవలసిన అవసరమున్నది. కేవలం నినాదాలు చేయడం, మీటింగులు చేయడంతో లక్ష్యం నెరవేరదు. ఆచరణాత్మక అడుగులు వేయవలసిన అవసరమున్నది. టర్కీయులు లేదా ఇస్లాంకు వ్యతిరేకంగా కోపం, అసూయకు గల కారణంను ప్రస్తావిస్తు ఈ పరిస్థితి మార్పునకు వారు (రజి) ఇట్లు మార్గదర్శనం చేశారు. అనగా ముస్లింలు తమ తప్పులను వీడి అల్లాహ్ తఆలా వైపు తిరిగి రావలెను, స్వయంగా ఇస్లాంను అర్థం చేసుకోవలెను, దాని వాస్తవాన్ని తెలుసుకోవలెను. ప్రస్తుతం ముస్లింలలో కొనసాగుతున్న అలసత్వం, సోమరితనం దూరమగుట కు వారిని చైతన్యవంతం చేయవలెను. నేడు కూడ ముస్లింలు ఇదే సూత్రంను పాటించవలసిన అవసర మున్నది. లేనిచో ఇస్లాం వ్యతిరేక ప్రపంచం ముస్లింల వలయంను తగ్గించుకుంటూ పోతుంది.

ఆల్ పార్టీస్ కాన్ఫరెన్స్ ఏర్పాటునకు ఒక అవకాశం వచ్చెను. అప్పుడు వారు (రజి) **"ఆల్ పార్టీస్ కాన్ఫరెన్స్ కార్యక్రమం గురించి ఒక విశ్లేషణ"** అంశంతో సూచనలిచ్చారు. ఈ కరపత్రంను హుజూర్ (రజి) 1925 సం॥ జూలై 13వ తేదీన రచించారు. ఈ కరపత్రంలో హుజూర్ (రజి) ముందుగా ఇస్లామీ ధార్మికత, రాజకీయంను పరిచయం చేశారు. రాజకీయ విషయాలలో ముస్లింలు పూర్తి ఐక్యత, సమైక్యతను ప్రదర్శించాలనే విలువైన సూత్రంను ప్రవేశపెట్టారు. రాజకీయపరంగా మీరు ఒక జాతిని విడదీసినచో అది ఇతర జాతులను ఆశ్రయించకుండా ఉండుట ఎలా సాధ్యమగును. అనంతరం ఇస్లాం అభివృద్ధి, ప్రగతి, దాని రాజకీయ పటిష్టత కొరకు మరికొన్ని ప్రతిపాదనలు అందించారు. వారు (రజి) ఇట్లనిరి. శాంతి స్థాపన కొరకు ఒకరు మరొకరి ధార్మిక విషయాలలో జోక్యం చేసుకోకూడదు. గొప్ప ధైర్యంతో ఇతరులను తమ విశ్వాసం మేరకు పని చేసుకోనివ్వండి. మీరు కూడ తమ తమ విశ్వాసం ప్రకారం పని చేసుకోండి.

పరిశ్రమలు, వ్యాపారం గురించి హుజూర్ (రజి) ఇట్లు తెలిపారు. వ్యాపారం అనే విభాగంను ముస్లింలు అత్యంత అధికంగా విస్మరించారు. వ్యాపార రంగంలో వారు హిందువులకు బానిసలుగా మారినారు. (అప్పుడు పరిస్థితులు ఇలాగే ఉండెను. ప్రస్తుతం ఈ విషయంలో ప్రపంచ ప్రభుత్వాల, వ్యాపారులకు మనం బానిసలైనాము. కావున ఇటు వైపు ముస్లిం ప్రభుత్వాలు దృష్టి సారించాల్సిన అవసరమున్నది.)

హుజూరె అన్వర్ ఇట్లనిరి. కొన్ని ముస్లిం దేశాలలో అహ్మదీయులు అవిశ్వాసులని ఒక ప్రత్యేక భావన ఉంది. సాధారణంగా ప్రతి వర్గం ఇతర వర్గంను అవిశ్వాసులని అంటుంది. ఇందుకే ముస్లిమేతరుల లో ఒక తప్పుడు భావన ఏర్పడుతుంది. ఇదే విషయం ముస్లింలకు నష్టం కలిగిస్తుంది. కావున ఈ విషయంను నేడు కూడ ముస్లిం ప్రభుత్వాలు, ముస్లింలు అర్థం చేసుకోవలసిన అవసరమున్నది.

భారత్ మరియు పాకిస్తాన్‌లోని అప్పటి పరిస్థితుల గురించి ఒక రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ జరిగింది. ఇందులో ముస్లింల ప్రాతినిధ్యం గురించి ప్రశ్న తలెత్తెను. ఆ సందర్భంన హుజూర్ (రజి) ప్రభుత్వంనకు ఇట్లు సలహా పంపిరి. రాజకీయ పక్షముల అభిప్రాయంతో ప్రతినిధులను ప్రభుత్వం ఎన్నుకోవలెను. తద్వారా కాన్ఫరెన్స్ నిర్ణయాలను ప్రజలు సంతోషంగా అంగీకరింతురు. ఇలాగే అప్పటి భారత దేశ రాజకీయ పరిస్థితుల పరిష్కారం కొరకు వారు (రజి) ఒక వ్యాసం వ్రాశారు. హుజూర్ (రజి) తమ వ్యాఖ్యానంలో ముస్లింల హక్కులు, అవసరాలను వివరంగా చర్చించారు. దాని వాస్తవికతను ఎత్తిచూపారు. దానికితోడు వారు (రజి) భారత దేశ రాజకీయ సమస్యలకు ఎంతో వివేకవంతమైన, సంతృప్తికరమైన పరిష్కారం ప్రవేశపెట్టారు. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొను వారు దానిని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్ధేశంతో దాని సంక్షిప్త, గొప్ప విశ్లేషణను అంగ్లంలో ప్రచురించుటకు వెంటనే పంపబడెను. ప్రత్యేకంగా ముస్లిం ప్రతినిధులకు దాని వలన ఎంతో ప్రయోజనం కలిగింది. హుజూర్ (రజి) గారి ఈ పుస్తకం భారత దేశంతో పాటు ఇంగ్లాండ్‌లో అనగా రెండు దేశాలలో చాలా ప్రాచుర్యం పొందింది. అదెంతో శ్రద్ధ, ఆసక్తితో చదవబడెను. అనేక రాజకీయ నిపుణులు, వ్యాఖ్యాతలు హుజూర్ (రజి)ను గొప్ప పదాలలో ప్రశంసించారు. తర్వాత హుజూరె అన్వర్ తారీఖె అహ్మదియ్యత్ సంఘటనలలో ఈ విశ్లేషణ గురించి కొన్నిటిని ఉదాహరణగా ప్రవేశ పెట్టారు. సర్ అబ్దుల్లాహ్ హారూన్ ఎమ్.ఎల్.ఏ. కరాచీ గారిట్లు తెలిపారు. నా దృష్టిలో రాజకీయ అంశం గురించి భారత దేశంలో ఎన్ని పుస్తకాలు రచించబడినావో వాటన్నిటిలో **“భారత దేశ రాజకీయ సమస్యల పరిష్కారం”** ఉత్తమ రచనలలో ఒకటి.

ఇలాగే ప్రపంచ ప్రస్తుత వ్యాకులతకు ఇస్లాం ప్రవేశపెట్టుతున్న పరిష్కారంను కూడ వారు (రజి) వ్రాశారు. సకల ప్రపంచ శాంతి స్థాపనను దృష్టియందుంచుకొని వారు (రజి) 1946 అక్టోబర్ 9వ తేదీన ఢిల్లీలో ఈ విజ్ఞానపూరిత ప్రసంగం చేశారు.

ఇస్లామీ చట్లాలు లేదా ఇస్లామీ ప్రాథమిక రాజ్యంగం గురించి కూడ వారు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ లెక్చర్ ప్రజా ప్రయోజనం దృష్ట్యా 1948 ఫిబ్రవరి 18వ తేదీన ఒక కరపత్ర రూపంలో ప్రచురించబడెను. ఈ ప్రసంగంలో వారు (రజి) ఇస్లామీ రాజ్యాంగంను వివరిస్తు ఈ కోణంను విశ్లేషించిరి. అనగా ప్రభుత్వ పునాది పూర్తిగా ఇస్లామీ ఉండదు. ఎందుకనగా అది సాధ్యం కాదు. కాని ప్రభుత్వ

విధానాలు ఇస్లాం పద్ధతిలో ఉండును. ముస్లింల గురించి కూడ దాని చట్టం ఇస్లామీ ఉండును. దీనినే ఇస్లాం ఆశిస్తుంది. హిందువులు, యూదులు, క్రైస్తవులు కూడ ఇస్లాంనే పాటించాలని ఇస్లాం ఎన్నటికి ఆదేశించలేదు. ఇందుకు ఇస్లాం పూర్తిగా విరుద్ధం.

ఇంకా హుజూర్ (రజి) రష్యా మరియు ప్రస్తుత యుద్ధం అనగా రెండవ ప్రపంచ యుద్ధంలో పోలేండ్‌లో రష్యా ప్రవేశించిన విషయం గురించి కూడ విశ్లేషించారు. రెండవ ప్రపంచ యుద్ధంలో పోలేండ్‌లో రష్యా ప్రవేశించినప్పుడు హ్రజత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఈ వ్యాసం వ్రాశారు. హుజూర్ (రజి) ఈ వ్యాసంలో పోలేండ్‌లో రష్యా ప్రవేశించిన కారణాలు, ఉద్దేశాలను విశ్లేషించారు. అంతర్జాతీయ పరిస్థితుల పట్ల కూడ వారికి లోతైన అవగాహన ఉండెను. అ అంశం గురించి వారి మరికొన్ని వ్యాసాలు గలవు. ధార్మిక లిటరేచర్, పవిత్ర ఖుర్ఆన్ విశ్లేషణలు అనేక సంఖ్యలో ఉన్నాయి. జుమా ఖుత్బాలు, జమాఅత్ సభలు, సందర్భాలలోని ఉపన్యాసాలు విద్య, విజ్ఞానంతో కూడిన ఒక అంతులేని నిధిగా ఉన్నాయి.

హ్రజత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తఆలా చేసిన వాగ్దానాన్ని హ్రజత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ (రజి) రూపంలో అన్ని కోణాల్లో పూర్తి చేశాడు. ఇప్పుడు మీ ముందు కొన్ని ఉదాహరణలను ప్రస్తావించాను. వారి (రజి) ద్వారా వెలువడిన ఈ విద్య, విజ్ఞానంతో కూడిన లిటరేచర్‌ను చదువుటకు మనం కూడ ప్రయత్నించవలెను. అనేక విషయాలు నేటి పరిస్థితులకు అనుగుణంగా ఉన్నాయి. కావున వాటిని మనం సద్వినియోగం చేసుకోవచ్చును. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక! (ఆమీన్)

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَن یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*